పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: మేయర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 19: హిందువులు, ముస్లింలు సర్వ మతాలను గౌర విస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరిం చుకొని గురువారం 33వ డివిజన్ పరిధిలోని గోదాంగడ్డ ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో షాహిద్, ఇర్ఫాన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుక ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని కులాలు మతాల పండుగలను కలిసి మెలిసి జరుపుకొని సర్వ మతాలను గౌరవించుకోవాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో ముస్లింలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి: నగర కమిషనర్

సప్తగిరి కాలనీలోని స్కూల్‌లో మొక్క నాటి నీళ్లు పోస్తున్న కమిషనర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 19: నగ రంలో అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడా లని నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. గురువారం నగ రంలో సాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. సీఎం అస్యూ రెన్స్ జనరల్ ఫండ్ కింద చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే 35వ డివిజన్‌లోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ తపై జరిగిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొ రేటర్ చాడగోండ బుచ్చిరెడ్డి, నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

గన్నేరువరం, సెప్టెంబర్ 19: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపిన రెడ్డి జేఏసీ

నరేందర్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న రెడ్డి జేఏసీ ప్రతినిధులు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19: అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేం దర్ రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ ప్రతినిధులు ఏ. రాంరెడ్డి, పి. రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, చుక్కా రెడ్డి తదితరులు కలిశారు. పట్టభద్రుల ఎన్నికల్లో మద్ద తుగా ఉంటామని హామీ ఇచ్చారు. గొప్ప విద్యావేత్త, సౌమ్యశీలైన నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.

కరాటే క్రీడాకారుడికి ఎమ్మెల్యే అభినందనలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని బంగారు పతకం సాధించిన ఏదుల్ల కృషిత్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్‌రావు గురువారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించేలా శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏదుల్ల రాజశేఖర్, దిండిగాల మహేశ్, తోట రాములు, తుల బాలయ్య, కోచ్ ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు పెరటికోళ్ల పంపిణీ

రామడుగు, సెప్టెంబర్19: మండలంలోని రామడుగు, షానగర్, శ్రీరాముల పల్లి గ్రామాల పరిధిలోగల ఎస్సీ లబ్ధిదారులకు ఈ నెల 20న ఉచిత పెరటికోడి పిల్లలతో పాటు దాణా, నీటి తొట్టిలను పంపిణీ చేయనున్నట్లు మండల పశువై ద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఉదయం 9 గంటలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఎస్సీ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

కార్మికురాలికి హెల్త్ కార్డు అందజేస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి

మానకొండూర్, సెప్టెంబర్ 19: పారిశుధ్య కార్మి కులు ఊరును శుభ్రంగా ఉంచడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్ర మంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో 'సఫాయి మిత్ర సురక్ష' కింద వైద్యశిబిరం ఏర్పాటు చేసి, పలువురు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలె క్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహ ణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేసి మాట్లా డారు. ఒక్కొక్క కార్మికుడికి మున్సిపల్, పంచాయతీ తరపున రూ. 440 చెల్లించి, జిల్లాలోని సుమారు 1300 మంది గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మి కులకు ఆరోగ్య కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. జీవనజ్యోతి కింద రూ. 2లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలిసా రిగా కరీంనగర్ జిల్లాలో పారిశుధ్యకార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో కలెక్టర్ వైద్యాధికారులు, యూనిసెఫ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ వెంకటేశ్, డీఎంఅం డ్‌హెచ్‌వో సుజాత, డీఆర్డీవో శ్రీధర్, పీహెచ్‌సీ వైద్యా ధికారి డాక్టర్ సౌమ్య, సీహెచ్‌వో రాజూనాయక్ తది తరులు పాల్గొన్నారు.

పీఎఫ్ కార్యాలయం ఎదుట బీఎంఎస్ ధర్నా

విద్యానగర్, సెప్టెంబర్ 19 : కార్మికులకు కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘం (బీఎం ఎస్) ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం పీఎఫ్ కమిషనర్ ద్వారా ప్రధానమంత్రికి పలు డిమాండ్‌లతో కూడిన పత్రాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్య దర్శి ఎం సుధీర్‌కుమార్, బీఎంఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు పి. సురేశ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్, తౌర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, సీహెచ్ రాజనర్సు, కమల, సంధ్య, జ్యోతి, రేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కేసు నమోదు

జమ్మికుంట, సెప్టెంబర్19: అదనపు కట్నం కోసం వేధించినందుకుగానూ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన ఎండీ సమీనాకు అదే గ్రామానికి చెందిన ఎండీ సమీ ర్‌తో 10 నెలల క్రితం వివాహం జరిగింది. సమీనా, సమీర్‌ల కాపురం కొద్ది రోజులు బాగానే సాగింది. కొన్ని నెలల నుంచి రూ.5లక్షలు అదనపు కట్నం తీసుకురావా లంటూ సమీనాను భర్త సమీర్, మామ గఫార్, అత్త కమర్ వేధింపులకు గురిచేస్తు న్నారు. వేధింపులు తాళలేక సమీనా పోలీసు లకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్తామామపై కేసు నమోదు చేసి నట్లు ఆయన చెప్పారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : ప్రస్తుత పరిస్థి తుల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని అంగన్‌వాడీ టీచర్ నయీమున్నీసా బేగం తెలిపారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం నగరం లోని కార్ఖానాగడ్డ-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం పరిధిలోని మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్య వంతమైన జీవనం కొనసాగించేందుకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్ర మంలో ఆయా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

ర్యాలీలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ అభిషేక్ మొహంతి

కమాన్‌చౌరస్తా/ రాంనగర్/మాన కొండూర్/శంకరపట్నం, సెప్టెంబర్ 19 : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ వేడుకలను గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకొ న్నారు. నగరంలోని కార్ఖానాగడ్డ, హుస్సేన్‌పుర వద్ద గల బొంబాయి స్కూల్ నుంచి మర్కజ్ మిలాద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షా ఖాలిద్ మొహియొద్దీన్ (ఫరీద్ బాబా) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి గులాం రబ్బాని, ఉపాధ్యక్షుడు జావిద్, ముఫ్తి నదీమ్, మౌలానా మహమ్మద్ షా ఖాద్రీ, ఎండీ జమీలొద్దీన్, అక్బర్ హుస్సేన్, షేక్ హుస్సేన్, సమద్ నవాబ్, హబీబొద్దీన్ హాజి, షౌకత్ అలీ, నవాజ్, కరీంనగర్ సదర్ ఖాజీ మన్ ఖబత్ షాఖాన్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణచౌక్ వద్ద మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో పాటు పలువురు మత పెద్దలు శాంతి, సామరస్యం, పరమత సహనం, ప్రేమ, సౌభ్రాతృత్వం వంటి అంశా లపై ప్రసంగించారు. అనంతరం ర్యాలీ ప్రధాన చౌరస్తాలు, వీధుల గుండా కరీముల్లాషా దర్గా వద్దకు చేరుకుంది. గోదాంగడ్డలోని ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్‌లో మేయర్ యాదగిరి సునీల్ రావు ముస్లింలకు అన్నదానం ఏర్పాటు చేశారు. మానకొండూర్, శంకరపట్నం మండల కేంద్రాల్లో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సంద ర్భంగా స్థానిక మసీద్‌లలో ప్రార్థనల అనంతరం ర్యాలీ తీశారు.

పోలీసుల భారీ బందోబస్తు..

నగరంలోని కరీముల్లాషా దర్గాతో పాటు మసీదుల్లో చౌరస్తాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు. ఇందులో భాగంగా, మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద సీపీ అభిషేక్ మొహంతి, ర్యాలీని పరిశీలించి, ముస్లిం మతపెద్దలతో మాట్లాడారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సైదాపూర్, సెప్టెంబర్19: మండలంలోని ఎలబోతారంలో పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎలబోతారం గ్రామంలో తనిఖీ చేయగా, 5క్వింటాళ్ల రేషన్ బియ్యం దొరికాయన్నారు. రేషన్‌బియ్యం నిలువ చేసిన భిక్షపతి, రాజయ్య, స్వామిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా అనిల్‌కుమార్

వీణవంక, సెప్టెంబర్ 19: మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల ప్రధానకార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడిగా టి.అనిల్ కుమార్ (యూపీఎస్, మల్లారెడ్డిపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు పంజాల కృష్ణమూర్తి, తిప్పని వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్‌కు వారు ధ్రువీ కరణ పత్రం అందజేశారు.

సీఈఐఆర్ ద్వారా 25 ఫోన్లు రికవరీ

రాంనగర్/ శంకరపట్నం, సెప్టెంబర్ 19 : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ పోలీసులు బాధితులు పోగొట్టుకున్న 25 సెల్‌ఫోన్లను గుర్తించి రిక వరీ చేశారు. గత కొంతకాలంగా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ విధా నంతో మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. గురువారం ఇన్‌స్పెక్టర్ రమేశ్ చేతుల మీదుగా బాధితులందరిని పిలిపించి ఫోన్లు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది ఏప్రిల్ నుంచి సీఈఐఆర్ విధానం వినియోగంలోకి వచ్చిందని, దీన్ని ఉపయోగించి ఇప్పటి వరకు 1035 మంది మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించినట్లు వెల్ల డించారు. శంకరపట్నం మండలం వంకా యగూడెం గ్రామంలోని అయ్యప్ప కాలనీకి చెందిన అగుల్ల శ్రీనివాస్ ఇటీవల కేశవప ట్నంలో తన స్మార్ట్‌ఫోన్‌ను పోగొట్టుకోగా సీఈఐఆర్ విధానంతో మొబైల్‌ను కను క్కొని తిరిగి ఫిర్యాదుదారుకు అప్పగించి నట్లు కేశవపట్నం ఎస్ఐ రవి తెలిపారు.

ఎస్జీఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 : పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఈనెల 23, 24 తేదీల్లో హుజూరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి భాష బోయిన వేణుగోపాల్ పేర్కొన్నారు. 23న అండర్-17 విభాగంలో బాల బాలికలకు, 24న అండర్-14 విభాగంలో బాలబాలి కలకు కబడ్డీ పోటీలు ఉంటాయని తెలి పారు. మండలస్థాయి క్రీడల్లో పాల్గొని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన జట్లు మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి, కన్వీనర్ల సంత కంతో కూడిన అర్హత ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటల్లోగా పోటీలు జరిగే ప్రాంతంలో రిపోర్ట్ చేయాలన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను త్వరలో జరిగే జోన్‌స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు పోటీల నిర్వాహకుడు సొల్లు సారయ్యను 9391739736 సెల్ నంబ ర్‌లో సంప్రదించాలని సూచించారు.

వినోద్ కుమార్ పరామర్శ

ఏనుగు రవీందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కార్పొరేషన్, సెప్టెంబర్ 19: హైదరాబాద్ స్టార్ హాస్పి టల్‌లో చేతికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుం టున్న కరీంనగర్ గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిని గురు వారం మాజీ ఎంపీ వినోద్ కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సేవా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పుర స్కరించుకుని దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏటా అందజేస్తున్న సేవా పురస్కారాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి ఎం.సరస్వతి తెలిపారు. 2024-25 సంవత్సరానికి గానూ వృద్ధా ప్యంలో ఉన్న వారికి సేవలందిస్తున్న సంస్థల నిర్వాహకులు www.wdse. telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు పొందవచ్చని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 25లోగా హైదరాబాద్‌లోని మలక్‌పేటలో గల దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని వెల్ల డించారు. పూర్తి వివరాల కోసం 9652394751, 040-245590480 నంబ ర్లలో సంప్రదించాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

బ్లూ టూత్‌ల పరికరాల వితరణ

కలెక్టరేట్/కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19 : నగరంలోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బ్లూటూత్ పరికరాలు వితరణ చేసి ఓ బాలుడు తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. రేకుర్తి శివారులోని అంధుల(దివ్యాంగుల) పాఠ శాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షల కోసం సిద్ధమవడం ఇబ్బందిగా మారగా, నగరానికి చెందిన అక్కినపల్లి విశ్రుత్‌రామ్ తన పుట్టిన రోజు సందర్భంగా గురువారం వారికి పాఠశాలలో బ్లూటూత్ పరికరాలు అంద జేశాడు. చదువుకు అంధత్వం అడ్డురాకూడదనే ఉద్దేశంతో ఎనిమిదేళ్లుగా అంధుల పాఠశాల విద్యార్థులకు బ్లూటూత్ పరికరాలు సమకూరుస్తున్నట్లు తెలి పాడు. కార్యక్రమంలో 'భరోసా' అధ్యక్షురాలు ఆకెనపల్లి శివజ్యోతీనాగరాజు, అభిరామ్, స్వప్న, సరళ, వర్షిణి, ఉపాధ్యాయులు భాస్కర్, రమేశ్‌తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తులం బంగారం హామీ ఏమైంది?

కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద లక్షాపదహారు రూపాయ లతో తులం బంగారం ఎప్పుడిస్తారో చెప్పాలని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసి యేషన్ జిల్లా కన్వీనర్ మహ్మద్ ఇంతియాజ్ డిమాండ్ చేశారు. గురువారం నగ రంలోని ముకరంపురలో గల ఆసంఘం నగర శాఖ కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అబ్బాస్, రాజ్‌మహ్మద్, సిరాజ్, సాకీర్, అబ్బూతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆటో సంఘం నూతన కమిటీలు

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 19: కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో కొత్తపల్లి, మానకొండూర్ మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల రాజేందర్ తెలిపారు. కొత్తపల్లి మండలాధ్య క్షుడిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా సురేందర్, ప్రచార కార్యదర్శిగా అశోక్, మండల జేఏసీ సభ్యులుగా అనిల్, శ్రీనివాస్, మానకొండూర్ మండలాధ్యక్షుడిగా శంకర్, ఉపా ధ్యక్షులుగా రమేశ్, సంపత్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యద ర్శిగా సంపత్, ప్రచార కార్యదర్శులుగా ఎల్లయ్య, మహేందర్, సతీశ్, జేఏసీ సభ్యులుగా వీరస్వామి, జితేందర్, సంపత్ ఎన్నికైనట్లు వెల్లడించారు.

కళాశాలల కమిషనర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట, సెప్టెంబర్ 19: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల గత ప్రిన్సిపాల్, అధ్యాపకుల నిర్లక్ష్యం వల్ల కళాశాలకు చెందిన ఫర్నిచర్ చోరీ జరిగిం దని, ఎన్‌సీసీ యూనిట్ రద్దయిందని, కళాశాలకు చెందిన భూమి కబ్జాకు గురైం దంటూ ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు గురువారం హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌లో ఫిర్యాదు చేశారు. కళాశాలలో చెట్లను కొందరు వ్యక్తులు నరికేస్తున్నారని, రాత్రికి రాత్రే అక్రమ నిర్మా ణాలు చేపట్టారని అందులో పేర్కొన్నారు. ఇదంతా జరిగినా గత ప్రిన్సిపాల్ రాజ శేఖర్, తదితరులు ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, కళాశాలలో చోరీ, భూకబ్జా, తదితర అంశాలపై విచా రణ చేయాలని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి 'ఈటల' పరామర్శ

జమ్మికుంట, సెప్టెంబర్ 19: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా తుమ్మేటి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తుమ్మేటి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈటల వెంట పలువురు బీజేపీ నాయకులు, తదితరులున్నారు.

నాయిని చెరువు పరిసర ప్రాంతాల్లోని చెత్త తొలగింపు

జమ్మికుంట, సెప్టెంబర్ 19: స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది నాయిని చెరువు పరిసర ప్రాంతాల్లోని చెత్త, ఇటీవల గణేశుడి నిమజ్జనం సందర్భంగా భక్తులు పారేసిన పూలదండలు, తదితర వ్యర్థ పదార్థాలను తొలగిం చారు. చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లనే వాడుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన నేరమని తెలిపారు. అందుకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

సీపీఐ సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

చిగురుమామిడి, సెప్టెంబర్ 19: ఇందుర్తి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మార్క గోపాల్ గౌడ్(90) అనారోగ్యంతో మృతి చెందగా, ఆ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మీరెడ్డి, మాజీ జడ్పీటీసీ అందె స్వామి, మండల నాయకులు అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్ పాషా, కూన లెనిన్ సంతాపం ప్రకటించారు. గోపాల్‌గౌడ్ పేద ప్రజలు, రైతుల పక్షాన నిలిచి, అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.

తల్లి జ్ఞాపకార్థం అంబేద్కర్ కాంస్య విగ్రహం వితరణ

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 19: పట్టణంలో నివాసముండే రావుల సుశీ లమ్మ ఇటీవల మరణించగా, ఆమె జ్ఞాపకార్థం ఆమె కుమారుడు రావుల రమ ణాచారి, మనుమలు తమ సొంతూరు సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో నెలకొల్పడానికి అంబేద్కర్ విగ్రహాన్ని అందజేశారు. గురువారం సుశీలమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో విగ్రహాన్ని గ్రామానికి చెందిన నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీజేపీ, ఓబీసీ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛతా హీ సేవా'

జమ్మికుంట, సెప్టెంబర్19: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా- 2024'కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, వ్యర్థ పదార్థాలను తొలగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ రవి, ఎల్ రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్, అధ్యాపకులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన నియామకం

తెలంగాణచౌక్, సెప్టెంబర్19: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి నియోజకవర్గానికి చెందిన బూత్కూరి కాంత నియామకయ్యారు. ఈ మేరకు నగరంలో సంఘ కార్యాలయంలో గురు వారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జేరిపో తుల మహేందర్ నియామక పత్రం అందజేశారు. సమావేశంలో నాయకులు మురళి, అనూష, మల్లేశం, విద్యాసాగర్ పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలని ఆర్డీవోకు వినతి

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 : ఆసిఫ్‌నగర్‌లోని బోగస్ ఓట్లను తొలగించాలని మాజీ ఎంపీటీసీ దావ కమలామనోహర్ ఆర్డీవో మహేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 500 వరకు బోగస్ ఓట్లు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపి తొలగించాలన్నారు. ఇక్కడ మాజీ వార్డు సభ్యులు సట్టు కరుణాకర్, బచ్చు కరు ణాకర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మధు, నరేశ్ కుమార్, తిరుపతి, మధు, శ్రీనివాస్, వినోద్, మహేశ్, కిట్టు పాల్గొన్నారు.

వరి తెగులుపై రైతులకు అవగాహన

వీణవంక, సెప్టెంబర్ 19: ఎలుబాక గ్రామంలో ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో వరిలో వచ్చే సుడిదోమ సమస్యపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుడిదోమ, అగ్గి తెగులు, తదితర రోగాలకు ఏఏ మందులు ఎలా వాడాలో ఈ సందర్భంగా ప్రొడక్ట్ మేనేజర్ మనీషా రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌జీఎం సుధాకర్‌రెడ్డి, ఏఎఫ్ఎం మహిపాల్‌రెడ్డి, డీజీఈ దీపక్‌రెడ్డి, డీజీవో అనిల్ కుమార్, రైతులు మీద వీరారెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Shanigarapu Nishika, D/o. Shanigarapu Ganesh, H.No: 4-15, Rudrangi, Rajanna Sircilla Dist. My Daughter Name is Changed as Shanigarapu Junia D/o. Shanigarapu Ganesh.
NTK-333470

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

'రైతాంగ సాయుధ పోరాటంలో వారి పాత్ర లేదు'

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 19: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కాంగ్రెస్, బీజేపీ పాత్ర లేదని ఉస్మానియా ప్రొఫె సర్ కాసీం పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో గురు వారం సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరి త్రను వక్రీకరిస్తున్న సమయంలో కమ్యూనిస్టులు వాస్తవ విష యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నాటి నిజాం తన సంస్థా నాన్ని భారత దేశంలో విలీనం చేశాడని పేర్కొన్నారు. కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేశం మాట్లా డారు. సభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బుచ్చన్న, తిరుపతి, సమ్మయ్య, పైడిపల్లి రాజు, వెంకటేశ్, గోవింద్ పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల నిరసన

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 19: తమ సమస్యలు పరి ష్కరించాలని మండలంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం ఎస్‌యూటీఎఫ్, గురుకుల ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమ యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్ర మంలో ఎస్‌యూటీఎఫ్ టెమ్రిస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, సెక్ర టరీ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీడ్ ఆర్గనైజర్‌పై ఏసీపీకి ఫిర్యాదు

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 19: నకిలీ సీడ్ అంటగట్టిన ఆర్గనైజర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన రైతు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి హుజూ రాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీకి ఫిర్యాదు చేశారు. గత యాసంగిలో తన ఆరు ఎకరాల భూమిలో సాగుకోసం చిన్నపాపయ్యపల్లి గ్రామానికి చెందిన శ్రీజ కంపెనీ ఆర్గనైజర్ గీసిడి కొండల్‌రెడ్డి మక్క విత్తనాలు ఇచ్చాడని, అయితే సీడ్ ప్రాబ్లంతో దిగుబడి తగ్గ డంతో ఒప్పందం ప్రకారం ఎకరానికి రూ.లక్షా 20వేలు ఇవ్వాలని కోరగా తనను దుర్భాషలాడడంతోపాటు అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వనని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నకిలీ సీడ్ అంటగట్టిన ఆర్గనైజర్ కొండల్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19 : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నగరంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు '21వ సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్' పేరిట మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఆంటోనీ డిసౌజ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్, మేనేజ్ మెంట్, అనలిటికల్ లీడర్‌షిప్ స్కిల్స్ పెంచుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీవో డాక్టర్ మహ్మద్ అబ్దుల్ సలీం, ఏసీవో బీ సంపత్ కుమార్, ఏవో బీ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19 : జిల్లా కేంద్రానికి చెందిన స్పందన యువసేన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ స్ట్రీట్ లో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో మరుగుదొడ్లను నిర్మించగా, గురువారం పాఠశాల హెచ్ఎం కృష్ణ గోపాల్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ ఉపాధ్యాయులు నాజీయా, షాంసుద్దీన్, మునవర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని రైతుల ఆందోళన

గన్నేరువరం, సెప్టెంబర్ 19 : పొలాలకు సాగునీరు లేక పంటలు ఎండుతున్నాయని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే బిగించాలని కోరుతూ రైతులు గురువారం గునుకుల కొండాపూర్ గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆందోళన చేపట్టారు. ఎస్ఎస్ 14 నంబర్ గల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై గత వేసవికాలం నుంచి అధిక లోడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికా రుల ఆదేశాల మేరకు గద్దె నిర్మాణాన్ని సైతం పూర్తి చేశామని, అయినా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించడం లేదన్నారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించి, పంటలు కాపాడాలని వేడుకున్నారు. దీనిపై విద్యుత్ శాఖ ఏఈ ఆంజనేయులును సంప్రదించగా, సమస్యను పరి ష్కరించడానికి కృషి చేస్తున్నామని, పది రోజుల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తామని తెలిపారు.

మహేందర్ వైద్య చికిత్సకు రూ.లక్ష విరాళం

ఒలింపిక్ సంఘం ప్రతినిధులకు రూ. లక్ష విలువైన చెక్కును అందజేస్తున్న జీనియస్ చెస్ అకాడమీ నిర్వాహకులు

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 : విష జ్వరంతో హైదరాబాద్‌లోని ఓ హాస్పిట ల్‌లో చేరిన నగరానికి చెందిన ఓ దినపత్రిక రిపోర్టర్ సిలివేరి మహేందర్ వైద్య చికిత్స కోసం కరీంనగర్‌కు చెందిన చెస్ జీనియస్ అకాడమీ నిర్వా హకులు రూ.లక్ష చెక్కును విరాళంగా అందించారు. కరీంనగర్‌లోని జీని యస్ చెస్ అకాడమీ ఫౌండర్ కంకటి కనకయ్య, అకాడమీ డైరెక్టర్, కోచ్ కంకటి అనూప్, సీనియర్ కోచ్ కె. సృజన్ కుమార్ చెస్ క్రీడాకారులు, చెస్ శిక్షకులు, స్నేహితుల సహకారంతో రూ.లక్షను విరాళంగా సేకరించి ఆ మొత్తాన్ని చెక్ రూపంలో గురువారం జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి చేతుల మీదుగా మహేందర్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా భారీ మొత్తంలో విరాళం అందించిన చెస్ అకాడమీ నిర్వాహకులకు పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇల్లందకుంట, సెప్టెంబర్19: సిరిసేడు గ్రామశివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభంజనం అనే యువకుడు మృతిచెందాడు. ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ప్రభంజనం, హైదరాబా ద్‌లో జరిగిన వినాయక నిమజ్జనోత్సవాలకు బ్యాండ్ కొట్టడానికి వెళ్లాడు. అనంతరం జమ్మికుంటకు చేరుకున్న అతడు, బుధవారం రాత్రి అక్కడి నుంచి రామకృష్ణాపూర్‌కు బైక్‌పై బయలుదేరాడు. సిరిసేడు గ్రామ శివారులో బైక్ ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొనడంతో మృతిచెం దాడు. అతడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

'ఐ ఫర్ ఫార్మర్' ఔదార్యం

వీణవంక, సెప్టెంబర్ 19: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన మ్యాక శ్రీనివాస్ (40) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబానికి ఐ ఫర్ ఫార్మర్ సంస్థ సభ్యులు పాడి ఆవును అందజేసి చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. మ్యాక శ్రీనివాస్ కుటుంబ పరిస్థితి చూసి చలించిన సంస్థ సభ్యులు.. వారి జీవనోపాధి కోసం రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్లు బి.కొండల్‌రెడ్డి, ముక్క ఐలన్న సమన్వయంతో సంస్థ నుంచి రూ.40 వేలతో పాడి ఆవును కొని అప్పగించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదా నందం, జిల్లా కో ఆర్డినేటర్ రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య తదిత రులు పాల్గొన్నారు.

నేడు నందిని సిధారెడ్డికి జాతీయ పురస్కార ప్రదానం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19 : తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం సౌజన్యంతో ఏటా ప్రదానం చేసే బుర్ర నర్సమ్మ లింగారెడ్డి స్మారక తెలంగాణ తెలుగు తేజం జాతీయ పురస్కారాన్ని ఈ ఏడాది తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డికి అందజేయనున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బీ మధుసూదన్ రెడ్డి, బొమ్మకంటి కిషన్, కోశాధికారి అనుముల దయాకర్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తెలంగాణచౌక్ వద్ద గల వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, సాహిత్యాభి మానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కలెక్టర్‌కు వినతి

మానకొండూర్, సెప్టెంబర్ 19: ఇటీవల మానకొండూర్ చెరువులో నిర్వహించిన వినాయకుల నిమజ్జనం సందర్భంగా పెద్దచెరువు విగ్రహాల వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయి నీరు కలుషితమవుతున్నదని, వెంటనే వ్యర్థాలను తొలగించి, పారి శుధ్య పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ గురువారం కలె క్టర్ పమేలాసత్పతికి మానకొండూర్‌లో వినతి పత్రం అంద జేశారు. ఇక్కడ వివిధ కులసంఘాల నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, షేక్ సొహైల్, పిండి సందీప్, బోడ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితాల సవరణకు సహకరించాలి

జమ్మికుంట, శంకరపట్నం, సైదాపూర్, ఇల్లందకుంట,/ గంగాధర, /వీణవంక, /మానకొండూర్,/చిగురుమామిడి/ గన్నేరువరం/ కరీంనగర్‌రూరల్/ చొప్పదండి/ రామడుగు, సెప్టెంబర్ 19: ఓటరు జాబితాల సవరణకు ప్రతి ఒక్కరూ సహ కరించాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లు సూచించారు. గురు వారం ఓటరు జాబితాల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణకు రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌వోలతో ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటరు లిస్టులను ప్రతి ఓటరుతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సరి చూసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోగా తెలుపాలని కోరారు. ఇక్కడ అధికారులు, పలు పార్టీల నాయకులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు. కాగా, చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఐదు బూత్‌లలో గునుకులపల్లి గ్రామానికి చెందిన ఓట్లు ఉండడం వల్ల గత ఎన్నికల్లో ఓటర్లు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, వారి ఓట్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు సవరణ చేయాలని గునుకులపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథరెడ్డి ఎంపీ డీవో ఖాజా మొయినుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు మొక్కల పంపిణీ

తెలంగాణచౌక్/ కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19: పుట్టపర్తి శ్రీసత్యసాయి బాబా 99వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని ఎస్సారార్ కళాశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో పాల్గొన్న 400 మంది విద్యార్థులకు పూలు, పండ్ల మొక్కలు అందజేశారు. కార్యక్ర మంలో శ్రీసత్యసాయి సేవా సంస్థల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొల్తెపు లింగమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ టి. రాజయ్య, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌తోపాటు శ్రీసత్యసాయి బాబా సేవా సంస్థ జిల్లా పురుష సేవాదళ్ సమ న్వయకర్త లక్ష్మణ్‌రావు, మహిళా విభాగం సేవాదళ్ సమన్వయ కర్త కోమల, సేవా సభ్యులు రాంరెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.